




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 12 | సంచిక : 7 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 26 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## రాముడిని అవమానించడం కాంగ్రెస్ కు అలవాటే...

**'రాముడు లేడు, రామాయణం లేదు' అంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది కాంగ్రెస్ పార్టీనే**



- అయోధ్య రామ మందిరంకు కాంగ్రెస్ దశాబ్దాల పాటు అడ్డుపడిందని మండిపాటు
- తమకు రాముడంటే అత్యంత విశ్వాసమని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీకి శ్రీరాముడి పట్ల ఏమాత్రం గౌరవం లేదని, ఆ పార్టీ మొదటి నుంచి రాముడిని అవమానిస్తూనే వస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. రాముడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు.గతంలో రామ సేతు వివాదంలో 'రాముడు లేడు, రామాయణం లేదు' అంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. దశాబ్దాల పాటు అయోధ్యలోని రామ మందిరం తలుపులు తెరుచుకోకుండా అడ్డుపడిందని ఆరోపించారు. అంతేకాకుండా, రాహుల్ గాంధీ గతంలో 'రామ మందిర ఉద్యమం విఫలమైంది' అని వ్యాఖ్యానిం చారని, ఇటీవల జరిగిన ప్రాణ వివరాలు 2లో..

# ఓయూకి మళ్లీ వస్తా..

# ఆర్ట్స్ కాలేజ్‌లో మీటింగ్ పెడతా

## చదువొక్కటే తలరాతలను మార్చేస్తుంది

## ఓయూకు ఏమిచ్చినా.. ఎంతిచ్చినా తక్కువే

- ఏం కావాల్నో అడగండి..తీర్చే బాధ్యత నాది
- మళ్లీ వస్తా.. ఆర్ట్స్ కాలేజీ దగ్గర మీటింగ్ పెడతా
- ఇది ప్రజాపాలన.. నిరసన తెలిపేవాళ్లు తెలుపొచ్చు
- ఒక్క పోలీసును యూనివర్సిటీలోకి రానియ్య
- మానవ మృగాలు ఫాంహౌస్లో ఉన్నయ్... వాటిని బంధించండి
- వాళ్లు మళ్లీ వస్తే ఓయూను బతకనియ్యరు.. ప్లాట్లు చేసి అమ్ముకుంటరు
- ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: ఉస్మానియా యూనివర్శిటీకి మళ్లీ వస్తానని.. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజ్?లో మీటింగ్ పెడతానని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మళ్లీ వచ్చిన రోజు ఓయూలో పోలీస్ పహారా వద్దు.. బారికేడ్లు అడ్డుపెట్టొదని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నిరసన తెలిపే స్వేచ్ఛనివ్వాలని.. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పే చిత్త శుద్ధి తనకు ఉందన్నారు. అప్పుడు విద్యార్థులు నిసన తెలిపినా తాను ఏమీ అనబోనని వాళ్లు లేవనెత్తిన సమస్యలపై అదేరోజు అక్కడికక్కడే సమాధానం చెబుతానని అన్నారు. నేను మల్లోసారి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చినప్పుడు ఎవరిని అరెస్టు చేయకండని పోలీసులను ఆదేశించారు. వివరాలు 2లో..

## ఎల్ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...

**అప్రమత్తమైన భారత బలగాలు**



- జమ్మూ కశ్మీర్ సరిహద్దులో పాక్ డ్రోన్ల సంచారం
- రాజౌరీ జిల్లాలోని పలు సెక్టార్లలో డ్రోన్లను గుర్తించిన భద్రతా బలగాలు
- నిఘా కోసమేనని అనుమానిస్తున్న అధికారులు
- కాసేపు చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు పయనం
- నియంత్రణ రేఖ వెంబడి భద్రతను కట్టుదిట్టం చేసిన సైన్యం

వివరాలు 2లో..

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు



- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- హైదరాబాద్, హన్మకొండ, జనగాం తదితర జిల్లాల్లో వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిం చింది. సోమవారం హైదరాబాద్, హన్మకొండ, వివరాలు 2లో..

## సైన్యం చేతిలో పాకిస్థాన్..

## ప్రధాని ఓ కీలుబొమ్మే

- పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక
- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్
- ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ
- ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజి క్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకు న్నారని ఒక నివే దిక సంచలన విషయాలు వెల్లడించింది. వివరాలు 2లో..

## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

**నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది**

- ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం
- దేశంలో పోలీసు రాజ్యం సృష్టించేందుకే ఈ ప్రయత్నమని విమర్శ
- అరెస్టైన నేతలు బీజేపీలో చేరకుండా చట్టం చేయగలరా? అని సవాల్



పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రిని పదవి నుంచి తొలగించే అధికారం రాష్ట్రపతికి నిజంగా ఉంటుందా? అని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్రం ప్రతిపాదిస్తున్న బిల్లులను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగించేలా ఉన్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిమండలి సలహా మేరకే రాష్ట్రపతి నడుచుకోవాలని వివరాలు 2లో..

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం



- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం నేడు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

హైదరాబాద్ పెన్ పవర్:భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత వివరాలు 2లో..

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మంత్రి బహిరంగ లేఖ

- యూరియా కొరత అంశంపై లేఖ రాసిన మంత్రి
- దేశమంతా యూరియా కొరత ఉందన్న తుమ్మల నాగేశ్వరరావు
- యూరియా కొరతకు రెండు కారణాలు ఉన్నాయన్న మంత్రి



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరి యా అంశంపై రైతులకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోనే కాదని దేశ మంతటా యూరియా కొరత ఉందని తెలిపారు.తెలంగాణలో యూరియా కొరత పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వివరాలు 2లో..

## కేసీఆర్ ను కూడా కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ చేశారు



- కూతురి ఎంపీ టికెట్ కోసమే కడియం పార్టీ మారారని రాజయ్య ఆరోపణ
- కడియం ఒక అవినీతి తిమింగలమంటూ ఘాటు వ్యాఖ్యలు
- విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పోస్టులు అమ్ముకున్నారని విమర్శ
- విదేశాల్లో ఆస్తులు, బినామీ లావాదేవీలు ఉన్నాయని ఆరోపణలు
- స్పీకర్ వెంటనే కడియం అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి

- బీఆర్ఎస్‌లో తిరిగి చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి
- రెండేళ్ల క్రితం పార్టీని వీడటం పొరపాటని అంగీకారం
- గతంలో తీసుకున్న నిర్ణయం పట్ల క్షమాపణ కోరిన నేత
- కమలం పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్న విజయ భారతి




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి పాతగూటికి చేరారు. ఆమె బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగొచ్చారు. సుమారు రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వివరాలు 2లో..

## దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి

**కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్**

- తెలంగాణలో దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీల గెలిచారన్న టీపీసీసీ అధ్యక్షుడు
- మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలతో వివాదం
- అధికార మదంతో కాంగ్రెస్ నేతల అడ్డగోలు మాటలని అరుణ విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధిం చిన 8 స్థానాలు దొంగ ఓట్ల పుణ్యమేనంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ ఆరోపణలపై మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహేశ్ గౌడ్ వ్యాఖ్యలను ఖండించిన ఆమె... కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే దొంగ ఓట్ల వ్యవహారాన్ని తేల్చాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... వివరాలు 2లో..

# ఓయూకి మళ్లీ వస్తా..
# ఆర్ట్స్ కాలేజ్‌లో మీటింగ్ పెడతా

- మొదటి పేజీ తరువాయి
సోమవారం (ఆగస్ట్ 25) సీఎం రేవంత్ రెడ్డి ఓయూలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

ఓయూ లేకపోతే తెలంగాణ చరిత్రనే లేదని.. ఉస్మానియా వర్శిటీ తెలంగాణకు పర్యాయ పదమన్నారు. ఉస్మానియా, తెలంగాణ రెండూ ఒక్కటేనన్నారు. ఓయూ గడ్డ నుంచే భారత స్వాతంత్ర్యం కోసం పీవీ నర్సింహారావు పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు, చారిత్రక ఘట్టాలకు ఓయూ వేదికన్నారు. దేశానికి ప్రధానిగా పని చేసిన పీవీ ఉస్మానియా యూనివర్శిటీ స్టూడెంటేనని, ఓయూలో చదువుకొని దేశ రాజకీయాల్లో ఎంతో మంది చక్రం తిప్పారన్నారు సీఎం రేవంత్. జైపాల్ రెడ్డి, జార్జి రెడ్డి, గద్దర్ తో పాటు ఎంతో మంది కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో ఓయూ రోల్ ఎంతో కీలకమని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థులే ముందున్నారని, ఉద్యమంలో రాజకీయ నేతలను ప్రజలు సంపూర్ణంగా విశ్వసించలేదన్నారు.

తెలంగాణ సాధనలో ఓయూ విద్యార్థులదే కీలక పాత్ర అని, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుడు శ్రీకాంత్ చారి కుటుంబానికి గత ప్రభుత్వ హయంలో ఏమీ దక్కలేదన్నారు. శ్రీకాంత్ చారి, యాదయ్య అందరి ముందే తెలంగాణ కోసం అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఓయూను గత పాలకులు నిర్వీర్యం చేశారని, కాలగర్భంలో కలపాలని చూశారని విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ఓయూకు పునర్ వైభవం వచ్చిందన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా వర్సిటీలకు వీసీలను నియమించామని, దళిత బిడ్డ కుమార్ ను ఓయూ వీసీగా అపాయింట్ చేశామని చెప్పారు. ఓయూకు ఎంతిచ్చినా తక్కువేనని.. డిసెంబర్?లో మళ్ళీ వచ్చి ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టి వందల కోట్లు నిధులిస్తానని హామీ ఇచ్చారు.

# ఎడిటర్ వ్యూ

## స్థానిక యుద్ధంలో కారు స్పీడ్ అందుకోలేదా? బ్రేకులు తప్పవా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.

**ఫామ్ హౌస్ కే పరిమితమయి...**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొనింది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు.

**రెండుగా చీలడంతో...**

ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

## సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మే

- మొదటి పేజీ తరువాయి
ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు.

మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు.మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు.ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?
### నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

- మొదటి పేజీ తరువాయి
రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఒవైసీ గుర్తుచేశారు. అలాంటప్పుడు, దానికి విరుద్ధంగా ప్రధానిని తొలగించే అధికారాన్ని రాష్ట్రపతికి ఎలా కట్టబెడతారని ఆయన నిలదీశారు. ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయించగలరా? అని పీటీఐతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.ఈ బిల్లుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కూడా కేంద్రం హరిస్తుందని ఒవైసీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే ఏ రాష్ట్రంలోనైనా నలుగురైదుగురు మంత్రులను అరెస్టు చేయగలదని, అలా జరిగితే ఆ రాష్ట్ర ప్రభుత్వం సులభంగా కూలిపోతుందని ఆయన అన్నారు. "ఇక రాష్ట్రాలకు స్వేచ్ఛ ఎక్కడ ఉంటుంది? అంతా మీ నియంత్రణలోనే ఉంటుంది కదా" అని కేంద్రంపై మండిపడ్డారు.ఈ బిల్లుల ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నమని దుయ్యబట్టారు. బీజేపీకి నిజంగా నైతిక విలువలపై నమ్మకం ఉంటే, అరెస్ట్ అయిన నాయకులు తమ పార్టీలో చేరకుండా ఒక చట్టం తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు.ఖ

## కేసీఆర్ ను కూడా కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ చేశారు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒక అవినీతి తిమింగలమని, ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పలేని అయోమయ స్థితిలో ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. కేవలం తన కుమార్తెకు ఎంపీ టికెట్ ఇప్పించుకోవడం కోసమే శ్రీహరి పార్టీ మారారని, తన రాజకీయ సమాధిని తానే నిర్మించుకున్నారని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా ప్రకటించిన కడియం శ్రీహరి, ఇప్పుడు అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. "పదిహేనేళ్ల పాటు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు గుర్తుకురాని అభివృద్ధి, ఇప్పుడు కొత్తగా గుర్తుకువచ్చిందా?" అని రాజయ్య నిలదీశారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేయడం పక్కనపెట్టి, కడియం శ్రీహరి మాత్రమే అభివృద్ధి చెందారని ఆరోపించారు.

శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలను అమ్ముకున్నారని, కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. అంతేకాకుండా, విదేశాల్లో ఆస్తులు కూడబెట్టారని, హైడల్ ప్రాజెక్టులను అమ్ముకున్నారని, బినామీ పేర్లతో ఆయనకు భారీగా ఆస్తులున్నాయని ఆరోపించారు. టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారుతానంటూ కేసీఆర్‌ను సైతం కడియం బ్లాక్‌మెయిల్ చేశారని రాజయ్య వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల విషయంలో స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని రాజయ్య డిమాండ్ చేశారు. "జస్టిస్ బీఆర్ గవాయ్ మూడు నెలల గడువు ఇచ్చారు. స్పీకర్ రాజ్యాంగాన్ని గౌరవించి, అంబేద్కర్ మీద గౌరవం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లే అవుతుంది" అని హెచ్చరించారు. కడియం శ్రీహరికి ప్రజలు కచ్చితంగా కర్రుకాల్చి వాత పెడతారని రాజయ్య జోస్యం చెప్పారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు

- మొదటి పేజీ తరువాయి
జగి త్యాల, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం... భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం... ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్,

పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి

- మొదటి పేజీ తరువాయి
వీడి బీజేపీలో చేరడం తాను చేసిన పొరపాటని ఆమె అంగీకరించడం గమనార్హం.

గతంలో బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన ఆలూరు విజయభారతి, రెండేళ్ల క్రితం ఆ పార్టీని వీడి కమలం గూటికి చేరారు. బీజేపీలో ఆమెకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించారు. అయితే, తాజాగా ఆమె తన రాజకీయ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్నారు. బీజేపీకి రాజీనామా చేసి, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.

ఈ సందర్భంగా, రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి వెళ్లాలన్న తన నిర్ణయం సరైనది కాదని ఆమె పేర్కొన్నారు. ఆనాడు తాను తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఆమె క్షమాపణలు కోరారు. "ఈ సభాముఖంగా మీ అందరి ముందు ఒకటి చెబుతున్నాను. రామన్నా (కేటీఆర్) ఐయామ్ వెరీ సారీ. రెండేళ్ల క్రితం నేను ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నాను. మీరు ఎప్పుడైతే వెల్‌కం బ్యాక్ హోం అన్నారో.. ఎక్కడో పరాయి దేశం నుంచి నా ఇంటికి వచ్చినంత సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు. ఇకపై తన రాజకీయ ప్రస్థానం బీఆర్ఎస్ పార్టీతోనే కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి

- మొదటి పేజీ తరువాయి
"దొంగ ఓట్ల గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. అలాంటి ఓట్లతో గెలిచే అలవాటు కాంగ్రెస్‌కే ఉంది. ఓటమి ఎదురైనప్పుడు మాత్రమే వారికి ఫేక్ ఓట్లు గుర్తుకొస్తాయి" అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయని, అలాంటప్పుడు దొంగ ఓట్లతో బీజేపీ మాత్రమే ఎలా గెలుస్తుందని ఆమె ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌ల మధ్య నలిగిపోతున్న మహేశ్ కుమార్ గౌడ్, తీవ్ర నిరాశతో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని డీకే అరుణ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు. బలహీనవర్గాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిని పదవి నుంచి తప్పించి బీసీ నేత అయిన మహేశ్ కుమార్ గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారం తలకెక్కి కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాముడిని అవమానించడం కాంగ్రెస్ కు అలవాటే...

- మొదటి పేజీ తరువాయి
ప్రతిష్ఠ వేడుకను సైతం కాంగ్రెస్ బహిష్కరించిందని మండిపడ్డారు. హిందువులను 'హింసాత్మకులు'గా అభివర్ణించింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన అన్నారు.రాముడి పేరును స్మరిస్తున్న బీజేపీని ఎగతాళి చేయడం వారి వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "కాంగ్రెస్‌కు రాముడిని అవమానించడం ఒక అలవాటుగా మారింది. కానీ మాకు రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. శ్రీరాముడు మాకు రాజకీయ అంశం కాదు, ఈ దేశపు గుండె చప్పుడు" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి చారిత్రక ఘట్టాల్లో కాంగ్రెస్ వ్యవహరించిన తీరును ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఆయన తెలిపారు. తాము రాముడి భక్తిని ఎన్నటికీ రాజకీయాలకు వాడుకోమని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మంత్రి బహిరంగ లేఖ

- మొదటి పేజీ తరువాయి
బహిరంగ లేఖ రాశారు. యూరియా కొరతకు ముఖ్యంగా రెండు కారణాలు ఉన్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఎర్ర సముద్రంలో నౌకాయానం నిలిచిపోవడంతో యూరియా సమయానికి అందడం లేదని తెలిపారు. రెండవది, దేశీయంగా యూరియా ఉత్పత్తి డిమాండుకు తగిన స్థాయిలో లేదని వెల్లడించారు.

## ఎల్ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...

జమ్మూ కశ్మీర్ సరిహద్దులో మరోసారి కలకలం రేగింది. పాకిస్థాన్‌కు చెందిన సుమారు అరడజను డ్రోన్లు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద కనిపించడంతో భారత బలగాలు అప్రమత్తం అయ్యాయి. నిఘా కోసమే పాకిస్థాన్ ఈ డ్రోన్లను పంపి ఉంటుందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 24, ఆదివారం రాత్రి రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, కనుయియాన్, బల్జరోయి సెక్టార్లలో ఈ డ్రోన్ల కదలికలను గుర్తించారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ డ్రోన్లు ఎల్ఓసీ వద్ద కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు వెళ్లిపోయినట్లు భద్రతా సిబ్బంది తెలిపారు.

ఈ డ్రోన్లను నిఘా లేదా కీలక సమాచార సేకరణ కోసం పంపి ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అయితే, వీటి ద్వారా ఆయుధాలు గానీ, ఇతర పేలుడు పదార్థాలు గానీ జారవిడిచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వెంటనే రంగంలోకి దిగాయి. సరిహద్దు వెంబడి గస్తీని, నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి. గతంలోనూ పాకిస్థాన్ వైపు నుంచి ఇలాంటి డ్రోన్ల చొరబాట్లు జరిగిన సందర్భాలున్నాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలు, భారత సైనిక స్థావరాల సమాచారం తెలుసుకునేందుకే పాక్ ఈ చర్యలకు పాల్పడుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తాజా ఘటనతో ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం

- మొదటి పేజీ తరువాయి
ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది.

"చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 25:**
అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల గ్రామాలైన, పెదబయలు మండలని కేంద్ర బిందువైన గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, మండల సాధన సమితి సహాయ కార్యదర్శి కొమ్మ బాలరాజు, మండల సాధన సమితి ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గోమంగిని అనుకోనున్న సుమారు 20 పంచాయతీలకు సింగల్ ఫేస్ విద్యుత్తు లైన్ ఉండడంతో మారుమూల గ్రామాలలో నిత్యం విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా గోమాంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ కొన్నిసార్లు విద్యుత్ అంతరాయంతో గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో విద్యుత్ లేక కొన్ని సందర్భాల్లో టార్చ్ లైట్లు తో డెలివరీ చేసిన పరిస్థితులు ఎదురయిందని, అదేవిధంగా సుదూర దూరం నుండి వస్తున్న పేషెంట్లు, మరియు కూలర్ ఫ్రీజ్ లో ఉంచవలసిన మందులు నిల్వంచటంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఒక మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ బోర్డులతో పాఠాలు చెప్పవలసి ఉన్నప్పటికీ విద్యుత్ సమస్య వల్ల కొన్నిసార్లు పాఠాలు బోధించే సమయంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సింగల్ ఫేస్ లైన్లో మార్చటం వలన సుమారు 20 పంచాయతీలకు త్రీఫేస్ లైను వెళుతుందని, దీనిక అధికారులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే గోమంగిలో త్రీఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి గోమంగినే విద్యుత్ సబ్ స్టేషన్ చేయాలని ఒక ప్రకటనలో వారి విజ్ఞప్తి చేశారు.

## నేడు రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ.

**పరవాడ(పెన్ పవర్) : ఆగస్టు 25:** రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాంకీ కమర్షియల్ హబ్ సమీపంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద మంగళవారం ఉదయం 9 గంట నుండి ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ సోమవారం విడుదల చేసిన పత్రిక పర్యటనలో పేర్కొన్నారు. చుట్టు గ్రామాల ప్రజలు, ఫార్మా పరిశ్రమలకు వచ్చే కార్మికులు ఉద్యోగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలపై కీలక సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ యొక్క పుట్టినరోజు సెప్టెంబర్ 2న జరగబోయే వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని, జనసేన పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ముందస్తు ముఖ్య సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు. అలాగే పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని వ్యక్తపరిచారు.సమావేశంలో పాల్గొన్న నేతలు, అభిమానులు మరియు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడుతూ, ఆయన పుట్టినరోజును ప్రజాసేవకు పునఃప్రేరణగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి తమ సేవలను అంకితం చేయాలనే సంకల్పాన్ని ఈ సమావేశం ద్వారా వ్యక్తపరిచారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ్ మార్క్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు),జీకే వీధి పంచాయతీ జనసేన అధ్యక్షుడు గడుతూరి పరమేశ్వరరావు, సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఊలం ఈశ్వరరావు, మంచులా పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు కూడ మధు కుమార్, జర్రెల పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షుడు చిక్కుడు అశోక్, లక్కవరపుపేట పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఎం కళ్యాణ్ చక్రవర్తి, దామనపల్లి అధ్యక్షుడు మాదల సతీష్, దేవరపల్లి జనసేన అధ్యక్షుడు అడపా పరమేశ్వరరావు, జనసేన నాయకులు గెమ్మెలి నర్సింగ్ రావు,కిల్లో రాంబాబు, మొట్టడం వెంకటేష్,అరడా కోటేశ్వరరావు,పాంగి శ్రీను, వనపల ఈశ్వర్,సుర్ల వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా కోనాపురం బొర్ర రోడ్డు



**అనంతగిరి పెన్ పవర్ ఆగస్టు 25.** అనంతగిరి మండలం బొర్రగేటువలస మొదలు కొని కోనాపురం నుంచి తోటవలస జంక్షన్ వరకు 13 కిలోమీటర్లు మేరకు రోడ్డు పూర్తిగా ఛిద్రమైయిందని, ఈ రోడ్డు నిర్మించి 22 సంవత్సరాలు కావస్తుంది, ఈరోడ్డు మార్గంలో ఉద్యోగస్తులు, చుట్టూ ప్రక్కల గ్రామాల గిరిజనులు నిత్యవసరాలు కొరకు రాక పోకలు సాగిస్తుంటారు 22 సంవత్సరాలు కావస్తుండటంతో రోడ్డు మార్గం పూర్తిగా ఛిద్రమైపోయిందని, నిత్యం రాకపోకల సాగించే వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుపుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరామత్తులు కాకుండా కోనాపురం నుంచి బొర్రగేటువలస వరకు నూతన తారు రోడ్డు వేయాలని కోరుతున్నారు.

## రింతాడా జిటిడబ్ల్యూఎ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎస్ఎంసి







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా గ్రామంలోని జిటిడబ్ల్యూఎ బాలికల ఆశ్రమ పాఠశాలను పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) చైర్మన్ టి.ఆనంద్ పాల్ సోమవారం సందర్శించారు.ఆయనతో పాటు ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఎం అనిల్ కూడా పాల్గొన్నారు. పాఠశాల కార్యక్రమాలపై సమగ్రంగా పరిశీలన జరిపిన సందర్భంగా, విద్యార్థులకు అందుతున్న మార్నింగ్ టీఫిన్, ప్రార్థన కార్యక్రమం, తరగతి గదుల పరిస్థితులు, బోధన విధానంపై వారు సమీక్ష నిర్వహించారు. అనంతరం వారు ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల అభివృద్ధిపై కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాఠశాల నాణ్యతను మెరుగుపరిచే దిశగా కమిటీ తరపున సంపూర్ణ సహకారం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. అదేవిధంగా, సెప్టెంబర్ 10న విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుమిత్రకు మరియు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి వారి అభిప్రాయాలను స్వీకరించారు. విద్యాబోధన, భోజన వసతులపై వారికి తగిన విధంగా విచారణ చేశారు. భోజన వసతులు, విద్యా బోధన సక్రమంగా ఉన్నట్లు విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## జీకే వీధి పోలీస్ స్టేషన్ ఎస్సైగా కె.సురేష్ బాధ్యతల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె.సురేష్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో టాస్క్ ఫోర్స్ విభాగంలో పనిచేసిన ఈయన బదిలీపై జీకే వీధి పోలీస్ స్టేషన్ ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సమస్యలపై అవగాహన ఏర్పరచుకొని ప్రజలతో సన్నిహిత్యంతో ముందుకు సాగేందుకు ప్రజల సహకారంతో నేర నియంత్రణ, మరియు శాంతి పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## కమలతోట గ్రామ అభివృద్ధినీ పట్టించుకోరా...?

- తీవ్ర మంచినీటి సమస్య, రహదారి కష్టాలు, పీవిటీజీలకు అందని గృహనిర్మాణ పథకం.
- సుమారు 84 కిలోమీటర్ల ప్రయాణించి ఒడిశా సరిహద్దు గ్రామాలు దాటుకొని అరకులోయ ఏరియా ఆసుపత్రికి చేరుతున్న రోగులు.







**అరకులోయ పెన్ పవర్ 25:**ఏజెన్సీ అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం, మండలంలో మాదల గ్రామపంచాయతీ కమలతోట గ్రామ అభివృద్ధినీ పట్టించుకోరా..? అని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రక్షిత మంచినీరు, పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్రం,రోడ్డు రహదారి సౌకర్యం లేదని, కమలతోట గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మంచినీరూ సౌకర్యంలేక గడ్డలో బురద నీరు త్రాగుతున్నామని గ్రామస్తులు అనారోగ్యాని గురియవున్నామని మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం మాదల గ్రామపంచాయతీ కమలతోట గ్రామంలో సుమారు 46 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారూ,అందులో 9 పివిటిజీ కుటుంబాలు ఉన్నాయి,కమలతోట గ్రామంలో వైద్య, విద్యా, మంచినీరు, పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్రం, రోడ్డు రహదారి గృహనిర్మాణం, సెల్ టవర్, సి సి రోడ్డు,మురుగు కాలువ,వీధి విద్యుత్ దీపాలులేక అనేక ప్రధాన సమస్యలతో గ్రామంలో మౌళిక సదుపాయాలులేక అభివృద్ధికి ఆమడ దూరంలో కమలతోట ఉందని, స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారూ. పంచాయతీ కేంద్రం నుంచి సుమారు 10 కిలో మీటర్లు రోడ్డు రహదారి సౌకర్యంలేదని,సుమారు 10 కిలోమీటర్ల నడక దారిలో ప్రయాణించి నందివలసలో రేషన్ బియ్యం విడిపించుకొంటున్నామని. సుమారు 84 కిలోమీటర్ల ప్రయాణించి ఒడిశా సరిహద్దు గ్రామాలు దాటుకొని అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రం ఏరియా ఆసుపత్రిలో చికిత్సకు సంప్రదించాలని గిరిజన మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో వైద్య ఆరోగ్య, విద్య, రహదారి, రక్షిత మంచినీరు, అంగన్వాడి, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల అల్లూరి జిల్లా కలెక్టర్లుకు పిర్యాదు చేస్తామని, జిల్లా కేంద్రంలో, మండల కేంద్రంలో, పంచాయతీ కేంద్రంలో ధర్నా, నిరసన, రాస్తారోకో, చేపడతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాబుగూడ పేసా కార్యదర్శి రామన్న, అప్పలరాజు,సింహాద్రి, రాంబాబు,అప్పారావు, పార్వతమ్మ, బొజ్జమ్మా, సుజాత, లక్ష్మి,కనకమ్మ,చిట్టెమ్మ, సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు మేలు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల సిబ్బంది మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ.




**అరకులోయ పెన్ పవర్ 25:**అరకులోయ మండలం కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం గిరిజన గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేయడంజరిగిందనీ వివరాలు ఇలా ఉన్నాయి.గద్యగూడ, సిమ్లిగూడ, స్వర్ణయిగూడ, నియాళిగూడ గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కలిగిస్తూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలని ఎన్ఎస్ఎస్ లు పి.నాగబాబు వై.విజయలక్ష్మి ఎం. అనిత కుమారి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కలిగిస్తూ మట్టి వినాయక పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ థర్మకోల్ వంటి వాటి వలన జల కాలుష్యం అవుతుందని మట్టి వినాయకుడే పర్యావరణ పరిరక్షణకు దోహదమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ రాజు బి లచ్చన్న, వికామేశ్వరరావు ,ఎస్ సోంబాబు, ఎస్ సురేష్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు పాల్పడుతున్న అధ్యాపకుడి పై బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు.




- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.
- నిందితుడు అరెస్ట్.. రిమాండ్కు తరలింపు .

**పరవాడ ( పెన్ పవర్ ఆగస్టు 25:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపులు పాల్పడుతున్న అధ్యాపకుడిపై ఓ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన విద్యాశాఖలో అలజడి సృష్టించింది. కెమిస్ట్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ అనే అధ్యాపకుడు తరచూ ఓ బాలికను లైంగికంగా వేధిస్తున్నాడని రెండు రోజుల క్రితం పరవాడ పోలీసులకు ఫిర్యాదు అందింది. అధ్యాపకుడు ప్రవర్తన పై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాలికల పట్ల ఆ అధ్యాపకుడు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతర కరంగా ఉందని పోలీసుల విచారణలో తేలింది. ఓ మహిళ హెూం మంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగటం పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు . ఈ ఘటనను మహిళా సంఘాలు ఖండించాయి. నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని మహిళా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పరవాడ సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కేసు విచారణ జరిపిన ఎస్సై లక్ష్మి ఫోక్సో చట్టం కింద నిందితుని పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడును అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. కాగా పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా సంచలనం కలిగిస్తుంది. ఈ ఘటనపై కూటమి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడుని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భక్తి ముసుకోలో భారీ దందాకు తెర తీసిన వైనం

## సంబంధిత అధికారులు పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న యువత






**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 25:**పారిశ్రామిక ప్రాంతమైన విశాఖ జిల్లాలో భారీ వినాయకుడి పేరుతో నిర్వాహకులు భక్తుల నుండి అక్రమ నగదు వసూలు చేసే వారిని అరికట్టి, ఆ ప్రాంతాల్లో స్టాల్స్, దర్శనాలు, పార్కింగ్లు, ఫోటోలు, ప్రత్యేక పూజలు పేరిట భక్తుల నుండి ఎటువంటి నగదు వసూలు చేయకుండా, ఎటువంటి వ్యాపారాలు చేయకుండా అనుమతులు మంజూరు చేయకూడదని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి కార్యాలయంలో మొల్లి పెంటిరాజు విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ప్రస్తుతం విశాఖ జిల్లా పరిధిలో ముఖ్యంగా గాజువాక పరిసర ప్రాంతాల్లో భారీ గణనాథుని పేరుతో నిర్వహిస్తున్న హిందువుల పవిత్ర పండగల్లో ఒకటైన వినాయక చవితిని ఆగస్టు 27న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ పండుగను ప్రజలందరూ ఎంతో భక్తి భావంతో , జాతి ఐక్యత కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, నేటి పిల్లలకు ఈ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసేలా నిర్వహిస్తారు .

కానీ నేడు కొంతమంది దీనిని వ్యాపారంగా భావించి దేవుని పేరుతో కేవలం నెల రోజుల్లోనే 15 లక్షల రూపాయలు పెట్టుబడితో కోట్ల రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారు, నిర్వాహకులు విగ్రహం పెట్టే ప్రాంతాల్లో సుమారు 40 నుండి 50 స్టాల్ ను పెట్టించి ఒక్కొక్కటి పదివేల రూపాయలు నుండి 50 వేల రూపాయలు వరకు వసూలు, అలాగే దర్శనాలు, ప్రత్యేక పూజలు, హెూమాలు పేరిట 100 రూపాయలు 200 , 500 రూపాయలు టికెట్లు పెట్టి గతంలో నిర్వాహకులు అనాధికారంగా వసూలు చేసేవారని, చెప్పులు స్టాండ్లు, కారు, బైక్ పార్కింగ్లు, ఫోటోగ్రఫీ పేరుతో అనేక రూపాల్లో అక్రమ వసూళ్లు చేపడతున్నారని,

ఈ మధ్యనే విశాఖ పోలీస్ కమిషనర్ హెచ్చరించడం జరిగింది. వినాయక మండపాలు వద్ద ఎటువంటి నగదు చెల్లింపులు ,స్టాల్స్ , పార్కింగ్ నగదు కలెక్ట్ చేయడం గానీ తీసుకోకూడదని ప్రజలందరికీ ఉచిత దర్శనాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఎవరైనా ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్ష విధిస్తామని తెలిపారు. కానీ ఇవేమీ వాళ్లకి తెలియనట్టు కొంతమంది నిర్వాహకులు ప్రస్తుతం వ్యవహరిస్తున్నా తీరు ఆస్యాస్పదంగా ఉంది

వినాయకుడి విగ్రహాలు పెట్టవద్దని కోరడం లేదు. ఎంత ఎత్తైన విగ్రహాలైనా మీరు భక్తి భావంతో ఏర్పాటు చేసుకోవచ్చుజిల్లా ప్రత్యేకతను చాటుకోవచ్చు.ని,

దేవుని పేరుతో వినాయకుని పెట్టే ప్రదేశాల్లో వ్యాపారంతో భక్తి భావంతో కాకుండా ధనభావంతోనే ఈ కార్యక్రమాలు ఇటువంటి చేపడుతున్నారని, ఇలాంటి చర్యలు విశాఖ జిల్లాలో కఠినంగా అరికట్టి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని మేము కోరుతున్నాము.

మీరు దయచేసి వీటిని అరికట్టి, కేవలం ఉత్సవాలు బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వారికి కొన్ని రోజులు మాత్రమే అనుమతులు ఇచ్చి, ప్రజలందరికీ ఎటువంటి నగదు చెల్లించకుండా, ఉచిత దర్శనాలు కల్పించి, ఈ ప్రాంతంలో ఎటువంటి వ్యాపారాలకు, అక్రమ వ్యాపారాలకు అనుమతి ఇవ్వకూడదని కోరుతున్నాము. ఇటువంటి చర్యలు నిర్వహించే నిర్వాహకులకు చట్టపరంగా తగిన శిక్ష వేయాలనికలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.

నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య ,కోన రమణ ,వంగలపూడి అప్పలరాజు , కడవల రమణ , దల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ ఒకటవ తేది నుండి పాటశాల విద్యార్థులకు ఆధార్ నమోదు




ఐటిడిఏ ఇంచార్జి పిఓ, జెసి డా.ఎం. జె. అభిషేక్ గౌడ




**పాడేరు,పెన్ పవర్,ఆగస్ట్ 25:** విద్యార్థులకు సెప్టెంబర్ ఒకటవ తేది నుండి పాఠశాల వద్దే ఆధార్ నమోదు చేయాలని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయం, ఐసిడిఏస్, పిఎంయు అధికారులతో చిన్నారులకు ఆధార్ పత్రాలు జారీపై సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఐదు నుండి ఏడు సంవత్సరాల వయస్సు ఉన్న వారు 21,630 మంది, వయసు పదిహేను నుండి పదిహేడు సంవత్సరాల వయస్సు ఉన్న వారు 10,969 మందికి పిల్లలకు ఆధార్ కార్డులు లేవన్నారు. వచ్చే నెల ఒకటవ తేది నుండి రెండు నెలల్లోగా జిల్లలో ఉన్న పాఠశాల విద్యార్థులకు ఆధార్ జారీ చేయాలని సూచించారు. పాఠశాల పరిధిలో నెట్వర్క్ సదుపాయం అందకపోతే దగ్గర ఉన్న సచావాలయానికి విద్యార్థులకు తలరించి ఆధార్ జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం జిల్లా మొత్తం లో 800 విద్యార్థులకు ఆధార్ జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మొత్తం చాల సీరియస్ గా తీసుకోని నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలని సూచించారు. ఆధార్ నమోదులు లేకపోవడం వల్ల ఇకెవైసిలు పెండింగ్ లో ఉంటున్న అన్నారు. పాఠశాలల వారీగా టార్గెట్ పెట్టుకోమని చెప్పారు . యంఆర్ఒలు, యంపిడిఒలను పరివేక్షణ చేయాలని ఆదేశించారు. ఆధార్ ఆపరేటర్స్ కు ఈ ప్రక్రియ పై అవగాహనా కల్పించాలన్నారు. ఆధార్ నమోదుకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు డబ్బులు చెల్లించాలని, మధ్య వర్తులకు డబ్బులు చెల్లించకూడదన్నారు.

ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, జిఎస్ డబ్లూ ఎస్ జిల్లా సమన్వయ కర్త కె. సునీల్, పాడేరు సిడిపిఓ జి.శారద దేవి , పిఎంయు ప్రోగ్రాం అధికారి రామ్ గోపాల్ , ఆధార్ కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక:-పెన్ పవర్ , ఆగస్టు 25:**రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సేవలను మరింత విస్తరిస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.సాంకేతికత వినియోగంతో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.జీవీఎంసీ 66 వ వార్డు కైలాష్ నగర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.క్యూఆర్ కోడ్ అనుసంధానంతో తయారు చేయబడిన ఈ కార్డుల ద్వారా రేషన్ తీసుకున్న క్షణంలోనే సంబంధిత లబ్ధిదారుని వివరాలు జిల్లా కార్యాలయంలో నమోదు అవుతాయని అన్నారు.రేషన్ పక్కదారి పడకుండా చేయడానికి ఇదొక స్మార్ట్ ప్రయత్నం అని తెలిపారు.డీలర్ల వద్ద ఉన్న ఈపోస్ యంత్రాల ఆధునీకరణ జరిగితే సేవలు మరింతగా ప్రజలకు చేరువ అవుతాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ%శీ%లో రేషన్ తీసుకోవాలంటే వాహనం వచ్చేదాకా వేచి ఉండాల్సి వచ్చేదని కానీ ఇప్పుడా పరిస్థితులు భిన్నం అన్నారు. నెలలో 15 రోజుల పాటు చౌక దుకాణం తెరిచి ఉంటుంది అని ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడే వెళ్లి రేషన్ పొందవచ్చని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ, అధికారి భాస్కరరావు, సహాయ సరఫరా అధికారి సర్కిల్ 3 కృష్ణ,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,బొండా జగన్,రౌతు శ్రీనివాస్,గంధం శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ,వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు,ముర్తాజ,సింగూరు అనంత్,పులి రమణారెడ్డి,నల్లూరి సూర్య నారాయణ, వెంకట రమణ , లంక లత, చౌక ధరల దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడు నిమజ్జనం ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 25:**వినాయక చవితి నిమజ్జం ఏర్పాట్లు యారాడ బీచ్ నందు పరిశీలిస్తున్న న్యూపోర్ట్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కామేశ్వరరావు, ఎస్సై శ్యామ్ సుందర్రావు, మరియు జీవీఎంసీ అధికారులు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయండి

- దిశ కమిటి అధ్యక్షురాలు ఎం.పి. గుమ్మా తనూజా రాణి



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 25 :** గిరిజనాభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయాలని దిశ కమిటి అధ్యక్షురాలు అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణి అన్నారు. గిరిజన ప్రాంతంల పని చేయడం అధికారులు అదృష్టంగా భావించాలన్నారు. అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయం, పశు సంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖలో పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. పథకాలు అమలు పై ప్రజా ఎంపిపిలు, జిల్లా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పథకాలు అమలులో ప్రజా ప్రతినిధులు నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కాఫీ రైతులకు అందిస్తున్న ఉపకరణాలపై ఆరా తీసారు. డ్రోన్ల గురించి ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని సూచించారు. రూ.10 లక్షల విలువైన డ్రోన్లను రూ.8 లక్షల రాయితీ పై ప్రభుత్వం అందిస్తోందని డ్రోన్లపై రైతులను చైతన్యం చేయాలని పేర్కొన్నారు. ఏజెన్సీకి దగ్గరలో కాఫీ పల్పింగ్ యూనిట్లు చేర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జాతీయ రహదారి విస్తరణలో ధ్వంసమైన చెక్ డ్యాంలు, తాగునీటి పైపులైన్లు మరమ్మతులు ఎప్పటి లోగా పూర్తి చేస్తారని నేషనల్ హైవే అధికారులను అడిగి తెలుసు కున్నారు.

# నేత్రదానం చేసిన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 25:** పలువురికి ఆదర్శంగా నిలుస్తూ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ నేత్రదానం చేసారు. జిల్లా కలెక్టర్తో పాటు అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణి, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు నేత్రదాన పత్రాలపై సంతకాలు చేసి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి అందజేసారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. టిబి వ్యాదిగ్రస్తులకు వైద్య సేవలకు టోల్ ఫ్రీ నంబరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి సెప్టెంబరు 8 తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జరుగుతున్నాయన్నారు. మరణించిన అనంతరం మీకిష్టమైన వ్యక్తికి కళ్లదానం చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ నేత్రదానం చేసి మరొకరి కంటి చూపును అందించాలన్నారు. టిబి వ్యైద్య సేవలకు 08935294080 నంబరు కు ఫోన్ చేసి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టాసంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ





**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 25:**కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ను జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి గ్రామ పెద్దలు సలాది అచ్చిబాబు విరోతు అప్పారావు పెట్ల అర్జున్ రావు మజ్జి రాజు సచివాలయం సిబ్బంది మహిళలు అందరు సమక్షంలో లబ్ధిదారులకు కాపు తుంగలాం కళ్యాణ మండపంలో పంపిణీ చేశారు.

# రోగులకు సకాలంలో వైద్యం అందాలి.





రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిపిఎంఓ.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 25. పెన్ పవర్.** మండలంలో రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఎంఓ.పి ఎల్,రఘు కుమార్. పీ,హెచ్,సి లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గురించి. వైద్యాధికారి శంకర్రావు,ను అడిగి తెలుసుకున్నారు.రోగులకు అందుతున సేవలు గురించి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలగురించి పలు సూచనలు చేసారు.ప్రస్తుతం వర్షాకాలం కావున గ్రామాలలో ఎప్పటికప్పుడు జ్వరాల సర్వేలు నిర్వహించాలని,ఆరోగ్య సేవలు రోగులకు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందితో అన్నారు.అలాగే పి హెచ్ సి చుట్టు ప్రక్కల పరిశీలించి.పరి శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో,కృష్ణరాజు.ఎల్ టి రాము.ఫార్మసిస్ట్,సంజీవ్.హెల్త్ అసిస్టెంట్,రాధాకృష్ణ.హెచ్.వీలు. మరియు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ పట్నంలో అరకు పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశాలు.

- విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 25. పెన్ పవర్.** విశాఖపట్నం లో అరకు పార్లమెంట్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం నాడు పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశాలు జరిగాయి. కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు,ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సభను ప్రారంభించారని ఆమె అన్నారు. అరకు పార్లమెంటరీ స్థానానికి సంబంధించి రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు త్రిసభ్య కమిటీ సభ్యులు,రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఇచ్ఛాపురం,ఏలూరు ఎమ్మెల్యేలు బెందాళం అశోక్,బి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది,అరకు పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రివర్యులు సంధ్యారాణి,సహచర ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారని ఆమె అన్నారు.విస్తృత స్థాయి సమావేశాల్లో పార్లమెంట్ కమిటీ,రాష్ట్ర కమిటీ,పార్లమెంట్ అనుబంధం కమిటీ,మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు,ఎంపీపీలు,జడ్పిటిసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఎమ్మెల్యే అన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25:**సచివాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన రింతాడా సచివాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించి అక్కడి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఉద్యోగి కార్యాలయానికి కచ్చితంగా సమయానికి హాజరై సేవలందించాలి. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే, తల్లికి వందనం ఈకేవైసీ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, పి-4 బంగారు కుటుంబాల దత్తత వివరాల రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించి అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. సచివాలయ కార్యకలాపాలపై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించబడతాయని, నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీడీవో తెలిపారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను మరింత అభివృద్ధి దిశగా

### ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఎం.పీ భరత్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25 :**విశాఖ ఎం.పీ భరత్ సోమవారం దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ గారిని చిన్న వాల్తేరు వద్ద ఉన్న రైల్వే గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎంపీ భరత్ విశాఖపట్నం రైల్వే అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలు, ఆధునిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రాంతీయ కనెక్టివిటీపై పూర్తి వివరంగా చర్చించారు.ఎం.పీ భరత్ మాట్లాడుతూ,సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లాలి అని విశాఖకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని, రానున్న రోజుల్లో కొత్త రైల్వే సేవలు, ఆధునిక సాంకేతికత, రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం మరింత కృషి జరగాలని కోరారు.జీఎం సందీప్ మాథుర్ గారు కూడా ఈ సందర్భంగా ఎంపీ భరత్ కి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విశాఖ రైల్వే అభివృద్ధి ప్రజల అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్ తరాలకు మేలుచేసే విధంగా కొనసా గుతుందని ఎం.పీ.భరత్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మరియు రైల్వే యూనియన్ విశ్రాంత నాయకులు చలసాని గాంధీ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మట్టి గణనాథుని ప్రతిమలనే పూజించాలి

- తీవ్ర కాలుష్యం బారినుంచి నగరానికి కాస్తంత ఊరట నిచ్చినట్టు అవుతుంది
- నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25** :ప్రజలను కాలుష్య బారినుంచి కొంచెంలో కొంచెమైనా కాపాడటానికి ప్రతీ ఒక్కరు మట్టి గణనాథుని ప్రతిమలనే పూజించాలని,తద్వారా రోజురోజుకూ అమాంతంగా పెరిగిపోతున్న తీవ్ర కాలుష్యం బారినుంచి నగరానికి కాస్తంత ఊరటనిచ్చినట్టు అవుతుందని నగర డిప్యూటీ మేయర్,జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నేత దల్లి గోవిందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు,విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రాంతం లోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)61వ వార్డు పరిధిలో ఉన్న మల్కాపురం గ్రామంలో జనసేన పార్టీ వార్డు ఇంఛార్జ దేవన్ రాజు ఆధ్వర్యంలో మట్టి గణనాథుని ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి,జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం, సమన్వయకర్త,ఏపీయుఎఫ్ఐడీసీ డైరెక్టర్ అంగ ప్రశాంతితో కలిసి స్థానిక మహిళలు, ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను తమ అమృత హస్తాల మీదుగా పంపిణీ చేశారు,ఈ మహత్తరమైన వేడుకలో వీర మహిళలు,వీరు గృహిణులు,యువతీ యువకులు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు,తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## రేషన్ షాప్ డీలర్లతో తహసీల్దార్ సమీక్షా సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు ఎఫ్.పి షాప్ డీలర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పి4 గురించి వివరించారు. మరియు వారిని మార్గదర్శిగా నమోదు చేశారు. అలాగే ఐ వి ఆర్ ఎస్ లో వచ్చిన నెగిటివ్ ఫీడ్ బ్యాక్ గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రజల సేవలో మరింత పారదర్శకత నిబద్ధత అవసరమని సేవల నాణ్యత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 13 వ వార్డులో త్రాగునీటి సమస్యకు పరిష్కారం




- లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- నేటి నుండి నిరంతరాయంగా తాగునీటి సరఫరా
- వార్డు పరిధిలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా:కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 25:**జివియంసి 13 వ వార్డులో కొద్ది రోజులుగా ముడసర్లోవ రిజర్వాయర్ నుండి రామకృష్ణాపురం శ్రీకృష్ణాపురం

ఎస్ఎస్ఎన్ నగర్ సెంటర్ జైల్ సర్ ప్రాంతాలకు నీటి సరఫరా లో ఉన్న సమస్యను గుర్తించి పరిష్కరించి నేటి నుండి నీటి సరఫరా యధావిధిగా కొనసాగుతుందని కార్పొరేటర్ తేలిపారు.

నీటి సరఫరాకు అంతరాయం కలిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆమె వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు వెలవపూడి రామకృష్ణ బాబు సూచనలతో వార్డులో గల పలు రేషన్ డిపోలు వద్ద స్మార్ట్ రేషన్ కార్డలు కార్పొరేటర్ పంపిణీ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 13వ వార్డు పరిధిలో 6650 స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు అయ్యాయని వాటిని రేషన్ షాపులు వద్ద లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పోత్రకొండ ధర్మారావు.జనసేన అధ్యక్షులు నీళ్ల పైడిరాజు.బిజెపి మండల కన్వీనర్ సతీష్.క్లస్టర్ ఇంచార్జ్ తురపూడి బాలస్వామి. మహిళా అధ్యక్షురాలు రమణి. ఒడిసెను శ్రీను బాలరాజు శ్రీనివాసరావు కృష్ణ ప్రసాద్ గురుమూర్తి. నగేష్ వెంకటేష్ కేశవరావు రాజు తదితరులు పాల్గొన్నారు.

ముడసర్లోవ నుండి దారపాలెం వెళ్లే వాటర్ లైన్ లీకేజ్ అయ్యి చిన్న ధార వస్తుంది. ఈ వాటర్ లైన్ రిపేరు పనులను ఈ రోజు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ గారు పరిశీలించి, త్వరగా రిపేర్లు పూర్తిచేసి రేపటి నుండి నీరు ఇవ్వాలని అధికారులకు ఆదేశించడం జరిగింది.

కావున రేపటినుండి ఈ ప్రాంతాలకు కొళాయి నీరు రావడం జరుగుతుందని గమనించగలరు.

## సాంప్రదాయ నృత్యాలు తో అలరించిన సదరన్ విద్యార్థులు

- మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు
- మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25** :సదరన్ విద్యా సంస్థలలో వినాయక చవితి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. పర్యావరణ హిత వినాయక చవితిని మట్టి వినాయకులను ఆరాధించే సత్ సాంప్రదాయాని కొనసాగించాలనే నినాదంతో ఈ ఉత్సవాలను చేస్తున్నట్లు సదరన్ విద్యాసంస్థల అధినేత సతీష్ పొన్నం తెలిపారు. ఈ వేడుకలకు విశాఖ దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా గా విచ్చేశారు. ఇటువంటి పర్యావరణహిత సాంప్రదాయాలు పాటిస్తున్నందుకు విద్యార్థులను సదరన్ యాజ మాన్యాని



అభినందించారు. విద్యార్థినీ విద్యా ర్థులు సాంప్రదాయ నృత్యాలతో ఉత్సవా నికి కొత్త శోభ తీసుకుని వచ్చారు.

ఈ సందర్భం గా మట్టి వినాయకుల పంపిణీ చేశారు.



కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత శ్రీ జగదీష్ గారు సదరన్ ఇన్స్టిట్యూట్ అధ్యాప కులు, సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# బంగారం కళకళ.. వెండి విలవిల!




**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు పైకి ఎగబాకుతూ ఇటు సామాన్యులను, అటు ధనికులను ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు బంగారం ధరల సంగతి అటు ఉంచితే వెండి ధరలు కూడా ఆకాశాన్ని తాకుతూ సామాన్యుడికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఒకప్పుడు 10 గ్రాముల వెండి కొనుగోలు చేయాలంటే.. కేవలం రూ.100 లేదా రూ.200 చెల్లించేవాళ్ళు. కానీ ఇప్పుడు ఏకంగా రూ.1300 నుండి రూ.1500 వరకు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. ముఖ్యంగా కేజీ వెండి ధర ఏకంగా ఆల్ టైం రికార్డ్ సృష్టించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇకపోతే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. బంగారం ధరలు రోజురోజుకీ తగ్గుతున్న నేపథ్యంలో.. అటు వెండి ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇది చూసిన సామాన్యులు కూడా బంగారం కళకళ.. వెండి విలవిల అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం..

తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ , విశాఖపట్నంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో నేటి బంగారం, వెండి ధరలు అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలు పండుగలు అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అటు పెట్టుబడి పెట్టాలనుకునే వారికి కూడా బంగారం ఒక మంచి సాధనం. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు పెరిగిపోతుండగా గత రెండు మూడు రోజులుగా ఇప్పుడు స్వల్పంగా తగ్గుతూ సామాన్యులకు ఊరట కలిగించాయి. కానీ వెండి ధరలు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయి.

ఇక నేడు నమోదైన ధరల వివరాల విషయానికొస్తే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 110 రూపాయలు తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం పై 100 రూపాయల మేరా తగ్గింది. కానీ వెండి ధర భారీగా పెరిగిపోయింది. కిలో వెండి పై ఏకంగా 1000 రూపాయలు పెరిగింది.

**రెండు తెలుగు రాష్ట్రాలలో బంగారం ధరలు..**

రెండు తెలుగు రాష్ట్రాలలో బంగారం ధరల విషయానికొస్తే.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 93,050 వద్ద కొనసాగగా.. 24 క్యారెట్ల ధర రూ.1,01,510 వద్ద కొనసాగుతోంది.

ఢిల్లీ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,200 కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,660 కి చేరుకుంది.

ముంబై , బెంగళూరు, చెన్నై వంటి నగరాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,050 కాగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,510 వద్ద కొనసాగుతోంది.

**వెండి ధరల విషయానికి వస్తే..**

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో వెండి ధర భారీగా పెరిగిపోయింది. కిలో వెండి ధర రూ.1,31,000 వద్ద కొనసాగుతోంది.

ఇటు చెన్నైలో కూడా కిలో వెండి ధర రూ.1,31,000 కొనసాగుగా.. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాలలో రూ.1,21,000 వద్ద కొనసాగుతోంది. మరి ఈ వెండి ధరలు ఎప్పుడు తగ్గుముఖం పడతాయో చూడాలి.

# తిరుమలకు జగన్...మళ్ళీ తెరపైకి ఆ డిమాండ్ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ తిరుమలకు రానున్నారు. ఆయన చాలా కాలం తరువాత శ్రీవారి దర్శనానికి వస్తున్నారు. జగన్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ అయితే ఖరారు అయింది అని అంటున్నారు. జగన్ తిరుమల పర్యటన కోసం వైసీపీ నేతలు అయితే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నారు అని అంటున్నారు.

**గత ఏడాది పరిణామాలు :**

సరిగ్గా ఏడాది క్రితం తిరుమల శ్రీవారి లడ్డూ మీద అతి పెద్ద రాజకీయ రాద్ధాంతం చెలరేగింది. అందులో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగింది అని ఏకంగా ప్రభుత్వ పెద్దలే విమర్శలు పెద్ద ఎత్తున చేశారు. వైసీపీ మీదనే అందరూ బాణాలు ఎక్కుపెట్టారు. దాంతో వైసీపీ నాడు ఉక్కిరిబిక్కిరి అయింది. ఈ క్రమంలో జగన్ తిరుమలకు వెళ్ళాలని అనుకున్నారు. శ్రీవారిని దర్శించుకోవడం ద్వారా తన భక్తిని చిత్తశుద్ధిని చాటాలని అనుకున్నారు. అయితే జగన్ తిరుమల పర్యటన ప్రకటన ఆనాడు రాజకీయ రచ్చకు దారి తీసింది.

**డిక్లరేషన్ మీద సంతకం :**

జగన్ శ్రీవారి మీద తనకు అచంచల విశ్వాసం ఉందని చెబుతూ టీటీడీకి డిక్లరేషన్ ఇవ్వాలని దాని మీద ఆయన సంతకం చేయాలని తెలుగుదేశం బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయి దాంతో అప్పట్లో తిరుపతి పరిసరాలు అన్నీ కూడా రాజకీయంగా వేడెక్కాయి. జగన్ చాలా కాలంగా తిరుమలకు వస్తున్నారు అపుడు లేని ఇబ్బంది ఇపుడు ఏమిటని వైసీపీ నాయకులు ఎదురు దాడి చేయడంతో మరింతగా




రాజకీయ మంట రాజుకుంది. పోలీసుల బందోబస్తు, ఆంక్షల నడుమ తిరుమల నిలిచింది. దాంతో జగన్ చివరి నిముషంలో తన తిరుపతి పర్యటన వాయిదా వేసుకున్నారు.


**ఇపుడు మళ్ళీ జగన్ :**

ఈ తాజాగా వస్తున్న సమాచారం జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే కనుక జగన్ ఈ నెల 27న తిరుమలకు వస్తారు అని అంటున్నారు. ఆయన శ్రీవారిని దర్శించుకుంటారు అని చెబుతున్నారు. అయితే జగన్ ఈసారి టూర్ సందర్భంగా డిక్లరేషన్ మీద రచ్చ జరుగుతుందా అన్నదే అంతా ఆలోచిస్తున్నారు. జగన్ తిరుమల శ్రీవారి మీద తనకు విశ్వాసం ఉందని చెబుతూ టీటీడీ ఇచ్చే డిక్లరేషన్ ఫారం మీద సంతకం చేయాల్సిందే అన్న మాట వినిపిస్తోంది. జగన్ అయినా ఎవరు అయినా రూల్ అందరికీ ఒక్కటే అంటున్నారు. ముందు సంతకం ఆ తరువాతమే దర్శనం అని అంటున్నారు. మరి జగన్ ఈసారి అయినా డిక్లరేషన్ మీద సంతకం పెడతారా అన్నది కూడా చర్చగా ఉంది.

**టీటీడీ పనితీరు మీద :**

ఇదిలా ఉంటే జగన్ తిరుమల శ్రీవారి దర్శనం తరువాత తిరుమలలోని టీటీడీ పనితీరు మీద పరిశీలన చేస్తారు అని అంటున్నారు. హథీరాం బాబా కు చెందిన భూములను తిరుపతిలో ఓబెరాయ్ హెటెల్ నిర్మాణానికి టీటీడీ కేటాయించిందని ఇప్పటికే స్థానిక వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. దాని మీద జగన్ మాట్లాడుతారు అని అంటున్నారు. అదే విధంగా శ్రీవాణి దర్శనం టికెట్ల విషయంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా అంతా జరుగుతోంది అని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. దాంతో ఆ ఇష్యూ మీద కూడా జగన్ మీడియాతో మాట్లాడుతారు అని అంటున్నారు. మొత్తం మీద ఈ నెల 27న జగన్ పర్యటన ఏ రకమైన చర్చకు రచ్చకు దారి తీస్తుందో చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# అమెరికాలో భారతీయ ట్రక్కు డ్రైవర్ కోసం 15 లక్షల సంతకాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ఇది కేవలం ఒక ప్రమాదం మాత్రమే కాదు, అక్రమ వలసలు, చట్ట అమలు, జాతి వివక్ష వంటి సున్నితమైన అంశాలను మళ్లీ తెరపైకి తెచ్చింది.

**ప్రమాదం వివరాలు**

ఆగస్టు 12న ఫ్లోరిడాలోని ఫోర్ట్ పియర్స్‌లో 28 ఏళ్ల భారతీయ ట్రక్కు డ్రైవర్ హర్జిందర్ సింగ్ నడుపుతున్న ట్రక్కు ఒక మినీ వ్యాన్‌ను ఢీకొంది. ఈ ఘోర ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తరువాత, హర్జిందర్‌ను కాలిఫోర్నియాలో అరెస్టు చేసి, కేసు విచారణ కోసం ఫ్లోరిడాకు తరలించారు. ఈ దుర్ఘటన దేశంలో విషాదాన్ని నింపింది.

**పిటిషన్‌కు భారీ మద్దతు**

ఈ ప్రమాదంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఒకవైపు ఈ ప్రమాదం ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని, కేవలం ఒక దురదృష్టకర సంఘటన అని వాదిస్తూ హర్జిందర్‌కు క్షమాభిక్ష ఇవ్వాలని కోరుతూ ఒక ఆన్‌లైన్ పిటిషన్ ప్రారంభమైంది. ఆశ్చర్యకరంగా ఈ పిటిషన్‌కు దాదాపు 15 లక్షల మందికి పైగా మద్దతు లభించింది. అతని చట్టపరమైన హోదా (పత్రాలు లేని వలసదారుడు) ఏదేమైనా, ఈ సంఘటన మానవత్వంతో చూడాలని పిటిషన్ కోరింది.

**అమెరికన్లలో వ్యతిరేకత, ప్రభుత్వ చర్యలు**

ఈ పిటిషన్ అమెరికాలో పెద్ద వివాదాన్ని సృష్టించింది. చాలామంది అమెరికన్లు "ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయినా ఒక అక్రమ వలసదారుడికి ఎందుకు క్షమాభిక్ష ఇవ్వాలి?" అని ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటన అమెరికా ఇమిగ్రేషన్ విధానాలపై కొత్త చర్చకు దారితీసింది. దీని ఫలితంగా, అమెరికా ప్రభుత్వం ట్రక్కు డ్రైవర్లకు వర్కర్ వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేసింది.

**జాతి వివక్షపై ఆరోపణలు, ప్రతిపిటిషన్**

ఈ కేసులో జాతి వివక్ష కోణం కూడా ఉందని కొందరు విమర్శకులు ఆరోపిస్తున్నారు. "ప్రమాదం చేసిన వ్యక్తి ఒక తెల్లవాడైతే, చనిపోయిన వారు భారతీయులు అయితే ఇలాంటి పిటిషన్ ఎవరూ ప్రారంభించరు" అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముగ్గురి ప్రాణాలు బలిగొన్న వ్యక్తిని సమర్థించడం హాస్యాస్పదమని వారు అంటున్నారు.

ఈ నేపథ్యంలో హర్జిందర్‌కు మద్దతుగా ఉన్నవారిని బహిష్కరించాలని కోరుతూ మరో ప్రతిపిటిషన్ కూడా ప్రారంభమైంది. "అమెరికా చట్టం కంటే ఎవరూ గొప్పవారు కాదు. నిర్లక్ష్యానికి ఇక్కడ చోటు లేదు. చట్టాన్ని ఉల్లంఘించేవారిని సమర్థించేవారికి కూడా ఇక్కడ స్థానం లేదు" అని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు.

హర్జిందర్ సింగ్ కేసు ఇప్పుడు కేవలం ఒక రోడ్డు ప్రమాదంగా కాకుండా, వలసదారుల సమస్యలు, చట్టపరమైన అంశాలు, జాతి వివక్ష వంటి లోతైన సామాజిక అంశాలను బహిర్గతం చేసింది. ఒకవైపు మానవత్వం ఆధారంగా క్షమాభిక్షను కోరే వాదనలు, మరోవైపు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని పట్టుబట్టే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కేసు చివరికి ఎలా ముగుస్తుందో వేచి చూడాలి. ఈ సంఘటన భవిష్యత్తులో అమెరికా ఇమిగ్రేషన్ విధానాలను ప్రభావితం చేయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వివాహిత నిక్కీ దారుణ హత్యలో బయటకు వచ్చిన షాకింగ్ నిజాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అదనపు కట్నం కోసం చిత్రహింసలకు గురి చేసి.. యాసిడ్ పోసి నిప్పు అంటించిన నోయిడా భర్త దుర్మార్గం దేశ వ్యాప్తంగా పెను సంచలనానికి గురి చేసింది. భర్త.. అత్తమామలు చిత్రహింసలు ఎంత దారుణంగా ఉన్నాయన్నది వీడియో వైరల్ కావటంతో వీరి దుర్మార్గం అందరికి తెలిసేలా చేసింది. ఈ ఉదంతానికి సంబంధించిన షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి. నిక్కీ.. ఆమె సోదరి కాంచన్ ను ఒకే ఇంట్లోని అన్నదమ్ములకు ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి జరగటానికి ముందు వీరు కొంతకాలం బ్యూటీపార్లర్ నడిపేవారు. పెళ్లి తర్వాత వీరిద్దరూ మళ్లీ బ్యూటీపార్లర్ మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించారు. దీన్ని నిక్కీ భర్త విపిన్.. అత్తమామలు కూడా ఒప్పుకోలేదు. దీంతో వారి మీద వాగ్వాదం జరిగినట్లుగా చెబుతున్నారు. అంతేకాదు.. తమ బ్యూటీ పార్లర్ ను ప్రమోట్ చేయటానికి నిక్కీ కాంచన్ లకు సంబంధించి 'మేక్ ఓవర్ బై కాంచన్' పేరుతో యూట్యూబ్, ఇన్ స్టాలో నడిపేవారు. వీరి ఇన్ స్టా ఖాతాకు54,500 మంది ఫాలోవర్లు ఉండేవారు. నిక్కీ ప్రైవేటు ఖాతాకు 1147మంది పాలోవర్లు ఉండగా.. కాంచన్ ఖాతాకు 22 వేల మంది ఫాలోవర్లు ఉండేవారు.ఒకే కుటుంబానికి చెందిన కాంచన్.. నిక్కీలను ఒకే ఇంటికి 2016లో పెళ్లి చేసి పంపారు.ఇద్దరిని అదనపు కట్నం కోసం ఇబ్బంది పెట్టేవారని అమ్మాయిల తల్లిదండ్రులు చెబుతున్నారు. అంతేకాదు.. ఇద్దరు అన్నదమ్ములకు వేరే మహిళలతో వివాహేతర సంబంధాలు ఉండేవని.. దీనికి సంబంధించి వీరి కుటుంబాల్లో గొడవలు అయినట్లుగా నిక్కీ సోదరి కాంచన్ తెలిపింది. ఇక.. నిక్కీ కొడుక్కి ఆరేళ్లు. తను చూస్తుండగానే తండ్రి.. నాయనమ్మలు కలిసి తన తల్లిని దారుణంగా హింసించి.. సజీవదహనం చేసిన వైనం పోలీసులకు చెప్పిన తీరు అందరి కంట కన్నీరు పెట్టేలా చేసింది. 'అమ్మను నాన్న.. నానమ్మ చెంప మీద కొట్టారు. ఆమె పెద్దగా అరిచింది. మండే వస్తువును అమ్మ మీద పోశారు. ఆ తర్వాత నాన్న లైటర్ తో నిప్పు పెట్టారు' అంటూ చెప్పిన వైనం పోలీసుల్ని సైతం కదిలిపోయేలా చేసిందని చెబుతున్నారు.

# 15 రోజుల్లో 'సార్ ఎమ్మెల్సీ'... సీఎం రేవంత్ సంచలన ప్రకటన!



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి హోదాలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కు వెళ్లారు రేవంత్ రెడ్డి. అదే పెద్ద సంచలనం అనుకుంటే... ఉద్యమాల పురిటి గడ్డ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు వ్యక్తులు ఉస్మానియా చరిత్రను కాలగర్భంలో కలపాలని చూశారని, తాము మాత్రం 108 ఏళ్ల చరిత్ర ఉన్న యూనివర్సిటీకి దళితుడిని వైస్ చాన్స్ లర్ ను చేశామని అన్నారు. అంతేకాదు.. ఉద్యమ గొంతుక అయిన ఓయూకు సెక్యూరిటీ కూడా లేకుండా వస్తానని.. నిరసనలు తెలిపినా ఏమీ అనబోనని హామీ ఇచ్చారు.

**మానవ రూపంలో మృగాలన్నీ ఫాంహౌస్ లోనే..**

ఇటీవలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల వివాదం నేపథ్యంలోనూ సీఎం రేవంత్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పై మండిపడ్డారు. సెంట్రల్ వర్సిటీలో ఎలాంటి క్రూర మృగాలు లేవని, మానవ రూపంలో మృగాలు అన్నీ ఫాంహౌస్ లోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటే ఓయూ అని, ఓయూ అంటే తెలంగాణ అని కొనియాడారు. దేశ రాజకీయాలను శాసించిన మాజీ ప్రధాని పీవీ, మాజీ సీఎం చెన్నారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వంటి ఎందరో నాయకులు ఇక్కడినుంచే వచ్చారని పేర్కొన్నారు.

**ఓయూకు మళ్లీ వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద సభ పెడతా**

తనకు అన్నిటికీ సమాధానం చెప్పే చిత్తశుద్ధి ఉందని, మళ్లీ ఓయూకు వస్తానని, ప్రఖ్యాత ఆర్ట్స్ కాలేజీ వద్ద సభ నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. పోలీసులు ఎవరూ రావొద్దని, విద్యార్థులు నిరసనకు దిగినా ఏమీ అనొద్దని అన్నారు. ఈ సభలోనే ఓయూకు సంబంధించిన జీవోలు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే తప్పేంటి?**

ఇటీవలి సుప్రీం కోర్టు తీర్పును పరిశీలనకు తీసుకుంటూ.. తాము 15 రోజుల్లో ప్రొఫెసర్ కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామన్నారు. ఒక ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే తప్పేంటని ప్రశ్నించారు. కోదండరాంకు వ్యతిరేకంగా కొందరు కోర్టుకు వెళ్లారని తప్పుబట్టారు.

# లండన్‌లో భారతీయ రెస్టారెంట్‌కు నిప్పు..టీనేజర్ సహా ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పు లండన్‌లోని ఇల్ఫోర్డ్‌లో ఉన్న ఓ భారతీయ రెస్టారెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసులో పోలీసులు ఒక 15 ఏళ్ల బాలుడిని, 54 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేశారు. జీవనానికి ముప్పు కలిగించే ఉద్దేశంతో నిప్పు పెట్టారన్న అనుమానంపై వీరిపై కేసు నమోదు చేశారు.

**ప్రమాదం జరిగిందిలా..**

శుక్రవారం రాత్రి 9:02 గంటల సమయంలో ఇల్ఫోర్డ్‌లోని ఇండియన్ అరోమా రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే లండన్ ఫైర్ బ్రిగేడ్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో భోజనం చేయడానికి వచ్చిన ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు కాలిన గాయాలతో తీవ్రంగా బాధపడ్డారు. వారిని లండన్ అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒక మహిళ, ఒక పురుషుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు బాధితులు సంఘటన స్థలం నుండి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు, వారి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**నిందితుల అరెస్ట్, దర్యాప్తు**

ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన మెట్రోపాలిటన్ పోలీసులు, రెస్టారెంట్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. సీసీటీవీ దృశ్యాల ప్రకారం.. ఇద్దరు నిందితులు మాస్కులు ధరించి రెస్టారెంట్‌లోకి వచ్చి, కావాలనే నిప్పు పెట్టినట్లు నిర్ధారించారు. ఈ నేరానికి పాల్పడినట్లు అనుమానిస్తున్న ఒక 15 ఏళ్ల బాలుడు, ఒక 54 ఏళ్ల వృద్ధుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలు, నిందితుల ఉద్దేశాలు ఇంకా తెలియాల్సి ఉందని మెట్రోపాలిటన్ పోలీసుల డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మార్క్ రోజర్స్ వెల్లడించారు. వారాంతం మొత్తం పోలీసులు గాంట్స్ హిల్‌లోని వుడ్‌ఫోర్డ్ అవెన్యూ ప్రాంతంలో నిఘా పెంచారు.

**రెస్టారెంట్ వివరాలు**

ఈ రెస్టారెంట్‌ను తెలుగు రాష్ట్రాలకు చెందిన రోహిత్ కలువల నిర్వహిస్తున్నారు. ఈ రెస్టారెంట్ గుత్తి వంకాయ వంటి ఆంధ్ర-తెలంగాణ ప్రత్యేక వంటకాలతో పాటు, అసలు భారతీయ వంటకాలను అందించడంలో ప్రసిద్ధి చెందిందని రెస్టారెంట్ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ రెస్టారెంట్ సినిమా, టీవీ బృందాలు, అలాగే వ్యాపార, సాంస్కృతిక.. దాతృత్వ కార్యక్రమాలకు కూడా మంచి వేదికగా పేరు పొందింది. ఈ ఘటన వల్ల రెస్టారెంట్‌కు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.


# పూజ కోసం పూజారికి రూ.10 పంపి రూ 5.99 లక్షలు దోచేశారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** చేసింది రేపు చేయకపోవటం. సీజన్ కు తగ్గట్లు.. ట్రెండ్ కు సూట్ అయ్యే కాన్సెప్టులతో మోసం చేసే విషయంలో సైబర్ నేరగాళ్ల తర్వాతే ఎవరైనా. ఎప్పటికప్పుడు కొత్త తరహాలో మోసం చేసే వారు.. తాజాగా హైదరాబాద్ లోని ఒక పూజారిని 'పూజ' పేరుతో దారుణంగా మోసం చేసిన వైనం వింటే షాక్ కు గురి కావాల్సిందే. హైదరాబాద్ లోని పాతబస్తీకి చెందిన పురానాపూల్ పూజారిని సైబర్ నేరస్తులు ఎలా ట్రాప్ చేశారన్నది చూస్తే..

సికింద్రాబాద్ మిలిటరీ ఆఫీసు నుంచి తాము ఫోన్ చేస్తున్నట్లుగా పూజారికి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశారు. కల్నల్ సారు ఆరోగ్యం బాగోలేదని.. ఆయన కోసం పూజలు చేయాలని కోరారు. మొత్తం 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితుల అవసరం ఉందని పేర్కొన్నారు. పూజల కోసం అడ్వాన్స్ కింద రూ.3 లక్షలు చెల్లిస్తామని ఎర వేశారు వీరి ట్రాప్ గురించి తెలియని పురోహితుడు.. వారి మాటల్ని పూర్తిగా నమ్మేశారుఅడ్వాన్సుగా రూ.10 పంపిన సైబర్ నేరగాళ్లు.. వీడియో కాల్ చేసి మిగిలిన డబ్బులు పంపుతామని నమ్మించారు. కార్డు.. పిన్ వివరాల్ని సేకరించి.. పురోహితుడు పంపిన సమాచారంతో ఆయన అకౌంట్ నుంచి విడతల వారీగా రూ.5.99 లక్షలు దోచేశారు. తాను దారుణంగా మోసపోయిన వైనాన్ని గుర్తించి వెంటనే 1930కి కాల్ చేసి సమాచారాన్ని ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ సీసీఎస్ కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం లభించినా దోచేందుకు సిద్ధంగా ఉన్న సైబర్ నేరగాళ్ల విషయంలో అందరూ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం తాజా ఉదంతం చెప్పకనే చెప్పేస్తుందని చెప్పాలి.

# 'సేనతో సేనాని'.. మార్పుకోరుతున్న సేనలు.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** 'సేనతో సేనాని' పేరుతో జనసేన ఈనెల 28వ తారీకు నుంచి విశాఖపట్నంలో మూడు రోజులు పాటు విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసింది. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించనున్నారు. ముఖ్యంగా రెండు కీలక అజెండాలను పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బలంగా నిర్ణయించుకున్నారు.

అయితే ఈ అజండాతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు కొంత మార్పును కోరుకుంటున్నారు. దానిపై కూడా చర్చించాలనేది వారు కోరుతున్న డిమాండ్. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా లేకపోవడం, గ్రామీణ స్థాయిలో పనులు చేస్తున్నప్పటికీ తమకు గుర్తింపు రావడం లేదు అనేది జనసేనలో కొన్నాళ్లుగా వినిపిస్తున్న మాట. ప్రధానంగా డామినేషన్ రాజకీయాలు జరుగుతున్నాయి అన్నది జనసేన నేతలు చెబుతున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్న నియోజకవర్గంలో కూడా డామినేట్ చేస్తున్నారని, ప్రచారం నుంచి పనుల వరకు అన్ని వారే చేయించుకుంటున్నారనేది జనసేనలో అంతర్గతంగా సాగుతున్న చర్చ.

ఇదే సమయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైలెంట్ గా ఉండడం, కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలోనూ అధికారంలోకి తీసుకురావడంలను కీలక పాత్ర పోషించిన జనసేనకు దక్కాల్సిన విధంగా గౌరవం దక్కడం లేదన్నది వారి ఆవేదన. కానీ, పవన్ కళ్యాణ్ మాత్రం మనకు రావలసిన దానికన్నా ఎక్కువగానే గౌరవం లభిస్తోందని అంతర్గతంగా చెబుతున్నారు. ఈ రెండు అంశాల మధ్య నాయకులు తల్లడిల్లుతున్నారు. అయితే, దీనిని సున్నితంగా తీసుకోవాలని, ప్రతి విషయంలోనూ పట్టుదలతో వ్యవహరిస్తే సరికాదు అన్నది జనసేన అధినేత చెబుతున్న మాట.

కానీ, క్షేత్రస్థాయిలో నాయకులు మాత్రం దీనిపైన చర్చించి ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. సామాజిక వర్గాల వారీగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత దూకుడుగా వ్యవహరించేలా నిర్ణయాలు తీసుకోవాలన్నది కార్యకర్తలు సూచిస్తున్న మాట. దీనికి ఏ మేరకు ఈ వేదిక ఉపయోగపడుతుంది భవిష్యత్తు నిర్ణయాలకు ఏ మేరకు దోహదపడుతుందని చూడాలి. ఎన్నికల నాటికి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసుకుంటే సొంతంగానే అధికారంలోకి రావాలన్నది కొందరు చెబుతున్న మాట. కానీ. కూటమితోనే 15 సంవత్సరాల పాటు ఉంటామని జనసేన అధినేత చెబుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తుందా లేక ఈ వేదిక కేవలం పొగడ్తలకు పరామర్శలకు మాత్రమే పరిమితం అవుతుందా అనేది చూడాలి. మరో కీలక అంశం... వివాదాస్పదమవుతున్న ఎమ్మెల్యేల తీరును ఈ వేదిక ద్వారా సరిచేయాలనేది కూడా నాయకుల నుంచి వినిపిస్తున్న మాట. ఒకరిద్దరు నాయకుల కారణంగా జనసేన పార్టీ ఇటీవల కాలంలో ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. తిరుపతి ఎమ్మెల్యే నుంచి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే వరకు ఒకరిద్దరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు పార్టీకి తలనొప్పులు తీసుకొస్తోంది. ఈ సమస్యను పరిష్కరించాలని, దారి తప్పుతున్న నేతలను గాడిన పెట్టాలని కొందరు సూచిస్తున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

# 30 రోజుల్లో జైలు బిల్లు...జేపీసీ కి విపక్షం బాయ్ కాట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** తీవ్ర నేరారోపణలు మీద అరెస్ట్ అయి వరుసగా ముప్పయి రోజుల పాటు జైలు జీవితం అనుభవించిన వారికి 31వ రోజున పదవి ఆటోమేటిక్ గా పోతుంది. అది పధాని ముఖ్యమంత్రి మంత్రులు ఎవరు అయినా సరే ఇది వర్తిస్తుంది. ఈ బిల్లుని లోక్ సభలో కేంద్ర హెూం మంత్రి తాజాగా ప్రవేశపెట్టారు. అయితే విపక్ష సభ్యుల అభ్యంతరాల మధ్య దానిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీకి పంపిస్తున్నట్లుగా ప్రకటించారు. లోక్ సభ రాజ్యసభ సభ్యులు మొత్తం 31 మందితో కలుపుకుని జేపీసీని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఇందులో అధికార బీజేపీ ఇతర ఎన్డీయే మిత్ర పక్షాలతో పాటు విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు కూడా ఉంటారు అని ప్రభుత్వం అంటోంది. అంతా కలసి ఈ బిల్లుని సమగ్రంగా పరిశీలించి తగిన సిఫార్సులు చేస్తే తుది బిల్లుని పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టాలన్నది కేంద్ర ప్రభుత్వం ఆలోచన.

**ఆదిలోనే గండి :**

అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకుని రావాలనుకుంటున్నా ఈ బిల్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉంది. దాంతో ఈ బిల్లు మీద కేంద్ర హెూం మంత్రి అనేక జాతీయ చానళ్ళతో మాట్లాడుతూ ఈ బిల్లు చాలా అవసరం అన్నారు. జైలు నుంచి పాలించాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదని ఆయన చెప్పుకొచ్చారు అందువల్లనే ఈ బిల్లుని తెస్తున్నామని సమర్ధించుకున్నారు. అయితే ఈ బిల్లుకు ఆదిలోనే విపక్షాలు గండి కొడుతున్నాయి. ఆ విధంగా ఎన్డీయే ప్రభుత్వానికి భారీ షాక్ ఇస్తున్నాయి.

**కాంగ్రెస్ సహా కీలక పార్టీలు నో :**

జేపీసీని బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ సహా ఇతర ఇండియా బ్లాక్ లోని పార్టీలు తాజాగా ప్రకటించడం విశేషం. పార్లమెంట్ జేపీసీలో తమ పార్టీల నుంచి ఎంపీలను ప్రతిపాదించమని సమాజ్‌వాదీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించాయని అంటున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోనికి ఆమ్ ఆద్మీ పార్టీ శివసేన యూబీటీ కూడా చేరాయి. తాము జాయింట్ పార్లమెంటరీ కమిటీని బహిష్కరిస్తున్నట్లుగా ఈ పార్టీలు అన్నీ ప్రకటించాయి. అదే విధంగా కాంగ్రెస్ తన పార్టీ ఎంపీలను పంపడానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదని ఆ పార్టీ ప్రకటించింది. ఇక ఈ బిల్లుని లోక్ సభలో ప్రవేశపెట్టిన సమయంలోనే , ప్రతిపక్ష నాయకులు దీనిని నిరసనగా వాకౌట్ చేశాయి.

**ప్రజాస్వామ్యం అణచివేత కోసం :**

ఈ బిల్లు కనుక చట్టం అయితే ప్రజాస్వామ్యం గొంతుని అణచివేస్తుందని శివసేన యూబీటీ స్పష్టంగా పేర్కొంటోంది. ఇక తాజాగా జరిగిన వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఈ వివాదాస్పదమైన బిల్లుని తెచ్చిందని అంటోంది. ఈ బిల్లును సమీక్షించడానికి ఏర్పాటు చేసిన జేపీసీ అన్నది కేవలం ఒక లాంచనం మాత్రమే అని ఆయన ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నురు. అందుకే ఈ జేపీసీలో శివసేన యుబిటి పాల్గొనదని ఆయన స్పష్టం చేశారు.

**జేపీసీ ఏర్పాటు అవుతుందా :**

నిజానికి అనేక బిల్లుల విషయంలో విస్తృత అభిప్రాయం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీని వేయడం అన్నది చాలా కాలంగా జరుగుతూనే ఉంది. అలా గతంలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లుని కూడా జేపీసీకి పంపించి ఆ మీదట పార్లమెంట్ లో చర్చకు పెట్టారు. ఈ బిల్లు కూడా అన్ని పార్టీల చర్చకు వస్తే తుది రూపంతో పార్లమెంట్ లో పెట్టాలని ఎన్డీఏ సర్కార్ ఆలోచిస్తోంది. కానీ 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందితే కేవలం నెలరోజులపాటు అరెస్టయినా ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించిన ఆరోపణలపై నిర్బంధించినా పదవులు పోతాయని విపక్షాలు అంటున్నాయి. పైగా విపక్షాలకే ఈ బిల్లు చట్టం అయితే ఎక్కువగా ప్రయోగించే ప్రమాదం ఉందని కూడా అంటున్నాయి. మరి ప్రధాన పక్షాలు లేని జేపీసీ ఏర్పాటు అవుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది

# నిర్ణయం మార్చుకున్న జగన్.. సర్కారుతో అమీతుమీ తేల్చుకోవడమేనట..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ జనం బాట పట్టనున్నారు. వచ్చే నెలలో రాజమండ్రి లేదా కర్నూలులో వైసీపీ తరఫున నిర్వహించే ధర్నాకు జగన్ హాజరుకానున్నారు. అదేవిధంగా దసరా తర్వాత జిల్లాల పర్యటనకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పేరిట జనంలోకి వస్తున్న జగన్.. పార్టీ పరమైన కార్యక్రమాలను అడపాదడపా మాత్రమే నిర్వహిస్తున్నారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలోనే కార్యకర్తలు, నాయకులతో సమావేశమవుతున్నారు. అయితే ఇకపై క్షేత్రస్థాయిలోనూ పార్టీకి ఊపు తేవాలన్న ఆలోచనతో జిల్లాల పర్యటనకు రూట్ మ్యాప్ తయారు చేయాలని పార్టీ వర్గాలను అధినేత ఆదేశించినట్లు సమాచారం.

**రైతు సమస్యలపై పోరుబాట**

గుంటూరు మిర్చియార్డు, పొదిలిలో పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో మామిడి రైతులు ఇలా ఒక్కో అంశాన్ని హైలెట్ చేస్తూ ఇన్నాళ్లు జగన్ పర్యటనలు సాగేవి. ఇదే సమయంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు, కరెంటు చార్జీలు, వ్యవసాయ సమస్యలపై పోరాటం వంటి కార్యక్రమాలకు జగన్ హాజరుకాలేదు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఆయన రాష్ట్రంలో ఉన్నా కూడా కేడర్ అంతా పాల్గొనేలా దిశానిర్దేశం చేశారే తప్ప, అధినేతగా జగన్ ఎక్కడా పాల్గొనలేదు. దీనికి కారణం కూటమి ప్రభుత్వానికి ఏడాది వరకు సమయం ఇవ్వాలనే. అదేసమయంలో అత్యావసర సమయాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ నేరుగా పోరాడారని చెబుతున్నారు.

**జిల్లాల పర్యటనలకు ప్రణాళిక**

ఇక ప్రభుత్వం ఏర్పడి 15 నెలల అవడం, జమిలి ఎన్నికలు జరిగితే ఏడాది ముందుగానే ఎన్నికలను ఎదుర్కోవాల్సి రావొచ్చనే అంచనాతో కార్యక్షేత్రంలోకి దిగాలని వైసీపీ అధినేత జగన్ తాజాగా నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తానని ఇప్పటికే ప్రకటించిన జగన్.. ఈ లోగా జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నేరుగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి నెలా రెండు రోజుల పాటు జిల్లాల్లో గడపాలని భావిస్తున్న జగన్, ఆ రెండు రోజులు పూర్తిగా జిల్లాలో పార్టీ పరిస్థితి, కేడర్ సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.


**ఇక ధర్నాల్లో జగన్**

ఇదే సమయంలో సర్కారుపై ఒత్తిడి పెంచేందుకు తాను కూడా ఇక నుంచి ధర్నా కార్యక్రమాల్లో పాల్గొనాలని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకోసం వచ్చేనెలలో దివ్యాంగ పింఛన్ల తొలగింపుపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ప్రస్తుతం దివ్యాంగుల పింఛన్ల పరిశీలనకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. పింఛన్ల వడబోతకే సర్కారు ఈ విధంగా చేస్తోందని, అనర్హుల పేరిట తమ పింఛన్లను తొలగిస్తారనే భయంతో చాలా చోట్ల దివ్యాంగులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాలకు వైసీపీ పరోక్షంగా సహకరిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. అయితే తాజాగా వైసీపీయే ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడంతో సమస్య రాజకీయంగా చర్చకు దారితీస్తోంది.

**పింఛన్ల కోతపై సీరియస్**

వచ్చేనెల నుంచి పింఛన్ల కోతపై ఆందోళనకు పిలుపునివ్వాలని భావిస్తున్న వైసీపీ.. రాజమండ్రి లేదా కర్నూలులో నిర్వహించనున్న ధర్నాలో అధినేత హాజరయ్యేలా వ్యూహం రచిస్తోందని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో వైసీపీకి బలమైన పట్టు ఉండగా, గత ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమైంది. రాయలసీమకు ముఖద్వారంగా చెప్పే కర్నూలులో మళ్లీ పుంజుకుంటే ఆటోమెటిక్ గా రాయలసీమపై ఆ ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. దీంతో జగన్ పాల్గొనే తొలి పోరు కార్యక్రమానికి రాయలసీమ వేదికైతే బాగుంటుందని చర్చిస్తున్నారు. ఇదే సమయంలో కోస్తాలో ఇంతవరకు వైసీపీ అధినేత పర్యటన లేకపోవడం, గత ఎన్నికల్లో ఆ ప్రాంతంలో పూర్తిగా చతికిలా పడటంతో కేడర్ లో ఊపు తేడానికి రాజమండ్రి అయితే బాగుంటుందనే సూచనలు వస్తున్నాయి. దీంతో ఈ రెండు చోట్ల ఎక్కడ పాల్గొనాలనేది అధినేత నిర్ణయానికి వదిలేయాలని నేతలు భావిస్తున్నారు. ఏదిఏమైనా ధర్నాలకు ఇన్నాళ్లు దూరంగా ఉన్న జగన్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం ఆసక్తి రేపుతోంది.

# భారత్ - అమెరికా మధ్య ట్రంప్ మరో చిచ్చు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం భారత-అమెరికా దౌత్య వర్గాల్లో మరోసారి చర్చకు దారితీసింది. భారత వ్యవహారాలపై ఎలాంటి అనుభవం లేని, అలాగే దక్షిణాసియా దౌత్యంలో నైపుణ్యం లేని సెర్జియో గోర్ ను భారత్‌కు రాయబారిగా నియమించాలన్న ట్రంప్ ఆలోచన వివాదాస్పదంగా మారింది. అంతేకాకుండా, దక్షిణ, మధ్య ఆసియాలకు ప్రత్యేక పర్యవేక్షకుడిగా కూడా ఇతనిని నియమించడం భారత్ ప్రాధాన్యతను తగ్గించడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గోర్ నియామకంపై అభ్యంతరాలు**

కేవలం 38 ఏళ్ళ వయసున్న సెర్జియో గోర్‌కు దౌత్యపరమైన అనుభవం లేదు. అతను ప్రధానంగా ట్రంప్‌కు వ్యక్తిగత సలహాదారుగా, రాజకీయ వ్యూహకర్తగా పనిచేశారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గోర్‌కు ఉన్న అర్హత ట్రంప్‌తో అతనికి ఉన్న వ్యక్తిగత సంబంధం మాత్రమే. మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ అభిప్రాయం ప్రకారం, భారత్‌లో రాయబారిగా ఉన్న వ్యక్తిని పాకిస్థాన్‌తో కలిపి దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం భారత్ ప్రాధాన్యతను తగ్గిస్తుంది. న్యూఢిల్లీ గతంలో ఇలాంటి ప్రయత్నాలను గట్టిగా వ్యతిరేకించింది.

**గతం పునరావృతమా?**

2009లో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. ఆ సమయంలో రిచర్డ్ హెూల్‌బ్రూక్‌ను భారత-పాక్-ఆఫ్ఘాన్ ప్రాంతానికి ప్రత్యేక రాయబారిగా నియమించాలని ప్రయత్నించారు. అయితే, భారత్ అభ్యంతరాల కారణంగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, హెూల్‌బ్రూక్ పదవిని కేవలం పాక్, ఆఫ్ఘాన్‌లకే పరిమితం చేశారు. ఇప్పుడు ట్రంప్ మళ్లీ అదే చరిత్రను పునరావృతం చేస్తున్నారని దౌత్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మున్ముందు సవాళ్లు**

సెర్జియో గోర్ నియామకం అమెరికా సెనేట్ ఆమోదం పొందాలి. ఇది ఒక పెద్ద సవాల్‌గా మారవచ్చు. గతంలో బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీ ఆమోదం పొందడానికే ఎక్కువ సమయం పట్టింది. గోర్ విషయంలోనూ ఇదే పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. సెర్జియో గోర్ నియామకం ద్వారా ట్రంప్ వ్యక్తిగత నమ్మకాల ఆధారంగా దౌత్య వ్యవస్థను మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది భారత్-అమెరికా సంబంధాలను బలోపేతం చేస్తుందా లేక మరింత సంక్లిష్టంగా మారుస్తుందా అనేది చూడాలి. భారత్ ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బీసీసీఐతో చేతులు కలపనున్న కొత్త కంపెనీ..

# టీమిండియాకు స్పాన్సర్ దొరికేసినట్టే



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు స్పాన్సర్ డ్రీమ్11కు బీసీసీఐ సోమవారం (ఆగస్టు 25) గుడ్ బై చెప్పింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ బిల్లు 2025'కు ఆమోదం తెలపడంతో రియల్ మనీ గేమ్స్ బ్యాన్ కావడమే ఇందుకు కారణం. బీసీసీఐ, డ్రీమ్11 మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయాయని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ధృవీకరించారు. జులై 2023 నుంచి టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగుతోంది. బీసీసీఐతో చేసుకున్న కాంట్రాక్టు ప్రకారం 2023 నుంచి 2026 వరకూ టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగాల్సి ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదు. డ్రీమ్ 11 నుంచి విడిపోవడంతో ఆసియా కప్ ముందు భారత క్రికెట్ జట్టు కొత్త స్పాన్సర్ షిప్ ను వెతుక్కోవాల్సిన పరిస్థితి. డ్రీమ్11 నిష్క్రమణ తర్వాత రెండు కంపెనీలు బీసీసీఐతో చేతులు కలిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. టయోటా మోటార్ కార్పొరేషన్, ఫిన్‌టెక్ స్టార్టప్ భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. టయోటా మోటార్ కార్పొరేషన్ కంపెనీ దాదాపు టీమిండియాకు కొత్త స్పాన్సర్ కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఆసియా కప్ కోసం డ్రీమ్ 11 ఉన్న లోగోలను ఇప్పటికే టీమిండియా జెర్సీలపై ముద్రించినా వాటిని కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్ కోసం ఉపయోగించదని తెలుస్తోంది.


దేశంలోని ఏ చట్టం అనుమతించని ఏ పనిని బీసీసీఐ చేయదని.. దేశంలో అమలు చేయబడిన ఏ చట్టాలను బోర్డు ఉల్లంఘించదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా చెప్పుకొచ్చారు. 358 కోట్లకు బీసీసీఐతో డ్రీమ్11 కాంట్రాక్టు కుదుర్చుకుంది. అయితే.. ఆన్ లైన్ గేమింగ్ యాక్ట్ అమల్లోకి రావడంతో ఒక ఏడాది మిగిలి ఉండగానే డ్రీమ్11కు బీసీసీఐ గుడ్ బై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. 2023లో బీసీసీఐతో రూ. 358 కోట్ల రూపాయల ఒప్పందంతో %డీజీఖ% నుండి డ్రీమ్11 స్పాన్సర్‌గా బాధ్యతలు స్వీకరించింది.

## తొలి రౌండ్‌లోనే ఓడిన మాజీ ఛాంపియన్.. కోపంతో రాకెట్ విరగ్గొట్టిన మెద్వెదేవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యన్ టెన్నిస్ ఆటగాడు డేనియల్ మెద్వెదేవ్ కు టెన్నిస్ లో కష్టకాలం కొనసాగుతోంది. ఏడాదికాలంగా గ్రాండ్ స్లామ్స్ టోర్నీల్లో దారుణంగా విఫలమవుతున్న ఈ రష్యన్ స్టార్ ఆటగాడికి యూఎస్ ఓపెన్‌లో బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిదారి పట్టాడు. భారత కాలమాన ప్రకారం సోమవారం (ఆగస్టు 25) ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజీ చేతిలో ఐదు సెట్ల థ్రిల్లర్‌లో ఓడిపోయాడు.

3 గంటల 45 నిమిషాల పాటు సాగిన ఈ బ్లాక్ బస్టర్ పోరులో 6–3, 7–5, 6–7(5), 0–6, 6–4తో మెద్వెదేవ్ పై బోంజీ విజయం సాధించాడు.

మెద్వెదేవ్ ఈ ఏడాది జరిగిన గ్రాండ్ స్లామ్స్ లో తొలి రౌండ్ లో ఓడిపోవడం వరుసగా ఇది మూడోసారి. అంతకముందు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ లోనూ తొలి రౌండ్ లోనే నిష్క్రమించాడు. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ లో తొలి రౌండ్ లో గెలిచినా రెండో రౌండ్ లో ఇంటిదారి పట్టాడు. 2021లో యూఎస్ ఓపెన్ ఛాంపియన్ గా నిలిచిన ఈ రష్యన్ స్టార్ ఆ తర్వాత మాత్రం ఆ జోరును కొనసాగించలేకపోయాడు. తొలి రెండు సెట్స్ ఓడిపోయిన తర్వాత సహనాన్ని కోల్పోయిన మెద్వెదేవ్ తన రాకెట్ విరగొట్టాడు. మొదటి రెండు సెట్‌లను 3–6, 5–7 తేడాతో కోల్పోయినా మూడు, నాలుగు సెట్ లను గెలిచి కంబ్యాక్ ఇచ్చాడు. మ్యాచ్



పాయింట్‌ను సేవ్ చేసి టైబ్రేకర్ లో మూడో సెట్ గెలవడం విశేషం. నిర్ణయాత్మకమైన ఐదో సెట్ లో మాత్రం ఆధిక్యంలో ఉండి కూడా మ్యాచ్ చేజార్చుకున్నాడు. నాలుగు సార్లు ఛాంపియన్, 24 గ్రాండ్ స్లామ్స్ ఛాంపియన్ నోవాక్ జొకోవిచ్ తొలి రౌండ్ ను అలవోకగా అధిగమించాడు. 6–1,7–6,6–2 తో టీన్ పై విజయం సాధించాడు.

# టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 ఔట్..

# అధికారికంగా ప్రకటించిన బీసీసీఐ

- టీమిండియా టైటిల్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలగిన డ్రీమ్11
- కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం ప్రభావంతో ఈ కీలక నిర్ణయం
- డ్రీమ్11తో బంధం ముగిసిందని ధ్రువీకరించిన బీసీసీఐ
- భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు ఉండవని స్పష్టీకరణ
- త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ పిలుస్తామన్న బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ టోర్నమెంట్‌కు కేవలం రెండు వారాల సమయం ఉందనగా భారత క్రికెట్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. జట్టు టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న ప్రముఖ ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్11, బీసీసీఐతో తన ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ఆమోదించిన "ఆన్‌లైన్ గేమింగ్ (ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్) బిల్లు, 2025" కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంపై బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా సోమవారం స్పందించారు. కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమల్లోకి రావడంతో డ్రీమ్11తో తమ భాగస్వామ్యాన్ని ముగిస్తున్నట్లు ఆయన ధ్రువీకరించారు. "భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో బీసీసీఐ ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండా జాగ్రత్త పడుతుంది. త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ ప్రకటన ఇస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ప్రస్తుతం భారత జట్టుకు టైటిల్ స్పాన్సర్ లేకుండా పోయింది.

గతేడాది జులైలో బైజూస్ స్థానంలో డ్రీమ్11, రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందంతో టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా బాధ్యతలు చేపట్టింది. ప్రస్తుతం యూఏఈలో జరగనున్న ఆసియా కప్‌కు సమయం తక్కువగా ఉండటంతో, భారత జట్టుకు కొత్త స్పాన్సర్ కోసం బీసీసీఐ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది.

# క్యూట్ హీరోయిన్ తెలుగులో ఎప్పుడు..?

మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కూతురు కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్ గా తన టాలెంట్ చూపిస్తుంది. తనకు నచ్చిన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది అమ్మడు. ప్రస్తుతం ఆమె లోక సినిమాతో ఈ నెల చివరన వస్తుంది. ప్రేమలు హీరో నెస్లన్ తో కలిసి కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ లోక సినిమాను డామినిక్ అరుణ్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను వేఫారర్ ఫిలిమ్స్ బ్యానర్ లో దుల్కర్ సల్మాన్ నిర్మించారు.

**కొత్త లోక టైటిల్ తో..**

ఆగస్టు 28న ఈ సినిమా మలయాళంలో రిలీజ్ అవుతుండగా ఈ సినిమాను అదే రోజు తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో కొత్త లోక టైటిల్ తో ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో ఈ మూవీని సితార బ్యానర్ రిలీజ్ చేస్తుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాగా వస్తున్న కొత్త లోక మీద హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. మలయాళ సినిమాలు ఎప్పుడూ కొత్త కంటెంట్ తో సినిమాలు చేస్తారు. ఐతే ఈ కొత్త లోక కూడా కొత్త ప్రయత్నమే అని అంటుంది అమ్మడు. కొత్త లోకాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని పలకరిస్తుంది కళ్యాణి. అమ్మడు అంతకుముందు అఖిల్ తో హలో, సాయి ధరం తేజ్ తో చిత్రలహరి సినిమాలు చేసింది. ఆ తర్వాత ఎందుకో అమ్మడు తెలుగులో సినిమాలు చేయలేదు. ఆఫర్లు రాలేదా లేదా వచ్చినా కూడా కళ్యాణి చేయనని అన్నదా అని తెలియదు కానీ కళ్యాణి ప్రియదర్శన్ మాత్రం తెలుగులో అసలు కనిపించట్లేదు.

**మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్..**

కొత్త లోక సినిమా ప్రమోషన్స్ కి ఇక్కడికి వస్తే మాత్రం కచ్చితంగా తెలుగులో నటించే విషయంపై ఆమెని నెటిజెన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తారని చెప్పొచ్చు. లోక ఇంటర్వ్యూలో తనకు



ప్రణవ్ మోహన్ లాల్ బెస్ట్ ఫ్రెండ్ అని.. మా గురించి ఎవరేం అనుకున్నా కూడా మా ఇద్దరికి ఒకరంటే ఒకరం బాగా తెలుసు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని అంటుంది కళ్యాణి.

ప్రణవ్ తో కలిసి కళ్యాణి హృదయం సినిమా చేసింది. ఆ సినిమా మలయాళంలో సూపర్ హిట్ అందుకుంది. మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్ అవ్వడంతో ప్రణవ్, కళ్యాణిలు కూడా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. హృదయం సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. కళ్యాణి ప్రియదర్శన్ డబ్బింగ్ సినిమా కొత్త లోక్ తెలుగు ఆడియన్స్ ని ఏమేరకు ఇంప్రెస్ చేస్తుందో చూడాలి. రీసెంట్ గా వచ్చిన ప్రమోషనల్ టీజర్ అయితే సినిమాపై మంచి హైప్ పెంచింది. కళ్యాణి ఈ ప్రాజెక్ట్ క్లిక్ అయితే ఇదే రూట్ లో మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com